**కథ**

ఆటో డ్రైవరుకు డబ్బులిచ్చి సూట్‌కేసు, బ్యాగు, పట్టు కొని లోపలికి వచ్చి నాటినక్కడే ఉంచి అలసటగా సోఫాలో వా...నో లేదో ఫోను రింగయింది.

''హలో! శార...ా హియర్'' అన్నాను రిసీవరు ఎత్తి. అవతలనుంచి పిన్ని గొంతు వినబడిం...

''ఇప్పుడే వచ్చావ... శారదా? మీ ఆడబిడ్డ, బాబు, మీ అత్తగారు, మామగారు అంతా బాగున్నారా?''

''అంతా బాగున్నా...రు పిన్నీ, విశేషాలేమిటి? రమేష్‌కి పెళ్లి ఖాయం చేసేరా?'' అని అడిగేను ఆత్రుతగా.

''రమేష్ వచ్చేముంద... బాబాయిగారిచ్చిన ప్రకటనకు వచ్చిన పెళ్లి సంబం...ాల్లో ఇరవైవరకు నప్పుతాయని ఎంచి పెట్టేము కదా ...నాటిలో ఒక్కటీ రమేష్‌కు నచ్చ లేదా పిన్నీ!'' అని అ...గాను.

# [illegible] పెళ్ళి

''ఆ సంబంధాలన్నీ వ...కి నచ్చేయే శారదా! పెళ్లి చూపులకు వెళ్లేము కూడ... వచ్చిన తరువాత వాడు ఆలోచించుకొని నచ్చినట్ట... చెప్పగానే ఫోను చేసి చెప్పేవాళ్లం. పెండింగులో ఉన్న ...ంబంధం సడన్‌గా కుదిరిపోయిందని కొందరు చె...రు. నిర్ణయం వెంటనే చెప్పలేమని, ఎదురు చూడ...ద్దని కొందరు, అమెరికా సంబంధమంటే ఇష్టము...దని ముందు చెప్పినా అక్కడే స్థిరపడటమంటే అమ్మాయికి జంకుగా ఉందని కొందరు, చెప్పి ...ప్పంచుకున్నారు'' అంది పిన్ని.

''బాధపడకు పిన్నీ! ర...ష్‌కు రాసిపెట్టివున్న పిల్ల వీళ్లలో లేదేమో'' అన్నాను.

''అంతే అయి ఉంటు...లే! లేకపోతే ఇంత పెద్ద ప్రయత్నం ఫలించకపోవడ...మిటి?'' అంది.

''టైము వస్తే ప్రయత్...ం అవసరం లేకుండానే కుదిరిపోతుంది'' అన్నాను ...గా ఉన్న పిన్నిని ఉత్సాహపరుస్తూ.

''మంచిమాటన్నావే శా...దా! అది సరేగానీ రమేష్ వచ్చేసరికే నువ్వు ఊరికి వెళ్లి...యావు కదా! ఇప్పటివరకు నిన్ను కలవడం అవ...ని బాధపడుతున్నాడే. పదిరోజుల్లో వెళ్లిపోతాడు. ...ు ఉదయం అల్లుడుగారు, పిల్లలు వెళ్లాక వచ్చెయ్... వాళ్ళను రాత్రికి వచ్చెయ్యమని బాబాయిగారు అ...డుగారితో చెబుతారు. రాత్రి భోజనాలయాక వెళ్లవ...చ్చు!'' అని చెప్పి ఫోను పెట్టేసింది పిన్ని.

ఇంజనీరింగులో పిహె...డి చేసి అమెరికాలో మంచి ఉద్యోగంలో స్థిరపడిన రమేష్, కన్నెపిల్లల కలల్లోకి వచ్చే రాకుమారుడిలాగా చక్కగా ఉంటాడు. మర్యాద, మన్ననా ఉన్నవాడు. ఇంతమంచి పెళ్లికొడుకుని అంతమంది ఆడపిల్లలు నచ్చుకోలేదంటే పైకి చెప్పలేని బలమైన కారణం ఏదో ఉండి ఉంటుంది అనుకున్నాను.

★ ★ ★

''హాయ్ అక్కా! బాగున్నావా? నువ్వు ఊళ్లో లేకపోవటంతో నాకేమీ తోచలేదనుకో. ఇప్పటికైనా వచ్చావు. చాలా సంతోషంగా ఉంది. అరె! ఏమిటలా చూస్తున్నావు? కొంచెం వెయిట్ పెరిగినంత మాత్రాన గుర్తుపట్టలేనంతగా మారిపోయానా? రా కూర్చో'' అంటూ పలకరించేసరికి ఆ ఆప్యాయతకు నా కళ్లు చెమర్చాయి.

''గుర్తు పట్టలేకపోవడ మేమిటి రమేష్? మూడేళ్ల క్రితం వచ్చినప్పుడు సన్నగానే ఉన్నావు. ఇప్పుడు నీలో వచ్చిన మార్పు చూస్తుంటే ఆశ్చర్యం వేసింది అంతే'' అన్నాను తడబడుతూ.

''ఊపిరి సలపనంత పనితో బాగా అలిసిపోతున్నాను. వండుకొనే ఓపిక లేక హోటల్లోనే తింటున్నాను. ఆటలు, ఎక్సర్‌సైజు అన్నీ బందయిపోయాయి;'' అన్నాడు.

''వీకెండ్‌లో ఏం చేస్తావు రమేష్?'' అని అడిగేను.

''ఎక్కువ సేపు లైబ్రరీలో చదువుకుంటూ గడుపుతాను. జర్నల్స్‌కి ఆర్టికల్స్ రాసి పంపిస్తూ ఉంటాను. అప్పుడు కూడా వంట జోలికి పోను'' అన్నాడు రమేష్.

'శరీరాన్ని శ్రమ పెట్టడం బొత్తిగా మానేశాడు. మనీపర్సు బరువును తగ్గించి మనిషి బరువును పెంచే హోటళ్లలో తింటున్నాడు. అందువల్లే బాగా లావెక్కి అసలు వయస్సుకంటే ఎక్కువ వయస్సున్న ... మోటుగా కనబడుతున్నాడు' అనుకున్నాను. ... మాట్లాడుకుంటూ ఉండగా పిన్ని వంటి...ంచి వచ్చి, ''ఇదిగోరా బాదం హల్వా'' అంటూ ... కొడుకు దగ్గిర పెట్టి నాకు కాఫీ ఇచ్చింది.

రమేష్ అమెరికా విశేషాలు చెప్తూనే ...ెసరట్టు, ఉప్మా, బాదంహల్వా తినటం పూర్తి చేశాడు. బాబాయిగారు బ్యాంకుకి వెళ్లి పెన్షను తీసుకొని అటునుంచి మార్కెట్ పని చూసుకొని వస్తానని తొమ్మిదింటికే పెరుగన్నం తిని బైటికి వెళ్లేరుట. అందుకని మేం ముగ్గురం ఒంటిగంటకు లంచ్‌కి కూర్చున్నాము. చామదుంపల వేపుడు, కొబ్బరి పచ్చడి, ముద్దపప్పు, ముక్కల పులుసు చేసింది. కరగబెట్టిన కమ్మని నెయ్యి, మీగడ పెరుగు తెచ్చి పెట్టింది. వంటకాలు అద్భుతంగా ఉన్నాయి.

''వీడు ఇంటి తిండికి మొహం వాచిపోయాడే శారదా!'' అంది పిన్ని భోజనాలు చేస్తూ ఉండగా

'ఎంతగా మొహం వాచిపోయి ఉన్నా మితిమీరి తింటే ఎలా?' అనుకున్నాను, బ్రేక్ ఫాస్ట్‌కి, లంచ్‌కి మధ్య వ్యవధి తక్కువైనా ఆవురావురుమంటూ తింటూన్న రమేష్‌ని చూస్తూ. భోజనం పూర్తవగానే పడుకుంటానంటూ బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయాడు. పిన్ని కూడా వెళ్లి పడుకుంది. నేను మ్యాగజైను చదువుతూ కూర్చున్నాను.


మూడు గంటలకు బాబాయిగారు బోలెడు సరుకులతో ఆటోలో దిగేరు. ఇద్దరం కలిసి సంచులన్నీ ఇంట్లోకి చేరవేసేము.

''రమేష్ వెళ్లేటప్పుడు ఇవ్వడానికి ఊరగాయలు, పిండి వంటలు చేస్తానందమ్మా! అందుకని ఇవన్నీ తెచ్చాను'' అన్నారు అలసటగా సోఫాలో కూర్చుంటూ. నేను మంచినీళ్లు తెచ్చి ఇచ్చాను. బాబాయి వెళ్లి బట్టలు మార్చుకొని కాళ్లు, చేతులు మొహం కడుక్కొని వచ్చారు. అలికిడి విని పిన్ని లేచి వంటింట్లోకి వెళ్లి ఒక ప్లేటులో అరిసెలు, కారప్పూస పెట్టి తెచ్చి బాబాయిగారికిచ్చింది.

''చూశావా శారదా? మేమిద్దమే ఉన్నప్పుడు నాకిష్టమైన వంటకం ఏది చెయ్యమన్నా, ఓపిక లేదనీ, నా ఒంటికి పడదనీ సాకులు చెప్పి చప్పిడికూడు పెట్టేదమ్మా మీ పిన్ని! కొడుకు వచ్చినప్పటినుంచి మాత్రం రోజూ నవకాయ పిండివంటలు చేస్తూంది. ఓపిక ఎలా వచ్చిందోమరి?'' అన్నారు బాబాయిగారు నవ్వుతూ.

''వాడి కోసమని పేరేకానీ మీకు పెట్టడం లేదా ఏమిటి?'' అంది పిన్ని సాధిస్తున్నట్టు.

''ఎందుకు పెట్టవూ? నువ్వు పురమాయించే సరుకులు మోసుకు రావడానికి నాకు సత్తువ ఉండాలి కదా!'' అన్నారు. వాళ్లిద్దరూ సరదాగా నవ్వుకుంటూ వాదించుకుంటూ ఉంటే నాకూ నవ్వాగలేదు.



కాఫీ కలిపి తెస్తాన: ూ పిన్ని వంటింట్లోకి వెళ్లింది.

''రమేష్‌కి ఈ ట్రిప్ ో పెళ్లి జరిగిపోతుందనీ, వాడు, వాడిభార్య మా ే కొన్నిరోజులు సరదాగా గడిపి వెళ్తారని ఎంతగాన అనుకున్నాం శారదా! ప్రక టన ఇచ్చి ప్రయత్నం చే ా వాడికి కళ్యాణం కలిసిరా లేదు'' అన్నారు బాబా ుగారు బాధపడుతూ. ా మనసులో మెదులుతు: మాట చెప్పటానికి అదే అనువైన సమయమని త ింది.

''వచ్చే ట్రిప్‌లోనైనా కళ్యాణం కలిసి రావాలంటే రమేష్ వెయిట్ బాగా త ్గి బాబాయ్'' అన్నాను.

''ఆడపిల్లగలవాళ్లు రకరకాల కారణాలు చెప్పి వద్దన్నా అసలుకారణం ః డి ఓవర్ వెయిటేనని నాకూ అనిపించిందమ్మా'' అ: ్రు బాబాయిగారు.

''ఆడపిల్లల తరఫు ు వకాల్తా పుచ్చుకున్నట్లు మాట్లాడుతున్నారేమి: బాబాయ్, కూతురూ కలిసి. పెద్ద చదువు, ( మెరికాలో మంచి ఉద్యోగం ఉన్న బంగారంలాం: పెళ్లికొడుకుని బొద్దుగా ఉన్నంత మాత్రాన వద్ద టం తెలివైన నిర్ణయమేనా? మరీ ఎంపుల్లకు పోవటం కాకపోతే'' అంటూ మండిపడింది పిన్ని.

''చదువు సంధ్యలు బాగున్నాయని, కంటికి నచ్చని పిల్లని రమేష్ పెళ్లి చేసుకుంటాడా పిన్నీ?'' అని అడిగేను.

''చేసుకోడు'' అంది పిన్ని.

''అలాగే ఆడపిల్ల కూడా ఇష్టంలేని పెళ్లి చేసుకోదు. అంతమాత్రాన ఎంపుల్లకు పోతున్నారని ఆడపిల్లల్ని ఆడిపోసుకోవడం సబబేనా? ఈరోజుల్లో ఆడపిల్లలు బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేస్తున్నారు. వాళ్లకు స్వంత ఆలోచనలు, అభిప్రాయాలు, అభిరుచులు ఉంటాయి. కోరుకున్న చదువు, ఉద్యోగం ఉన్న మనిషి కంటికి కూడా నచ్చితేనే ఒప్పుకుంటారు. లేకపోతే పెళ్లిని వాయిదా వేసుకుంటారే తప్ప రాజీపడి చేసుకోరు. అసలు పెళ్లి మాట అటుంచి అతి బరువు ఆరోగ్యానికి మంచిది కాదని నీకు మాత్రం తెలియదా పిన్నీ!'' అన్నాను.

''నిజమేనే శారదా! రాక రాక ఇంటికి వచ్చిన కొడుక్కి ఇష్టమైనవన్నీ చేసి పెట్టాలనే ఆరాటంతో ఆ విషయాన్ని పట్టించుకోలేదే!'' అంది పిన్ని.

''నిజానికి విషయం రమేష్‌కి తెలియనిది కాదు పిన్నీ! కాకపోతే నిర్లక్ష్యం చేస్తున్నాడంతే. వెయిట్ విషయంలో జాగ్రత్తపడమని చెప్పాలనే అనుకున్నాను. కానీ భయం వేసింది. నన్నెంతో అభిమానించే తమ్ముడు నామీద కోపం తెచ్చుకొంటే నేను భరించ లేను'' అన్నాను.

## జి. సరస్వతి

''నా మేలు కోరే ఆప్తురాలైన అక్కవి నువ్వు. నీమీద నేను కోపం తెచ్చుకుంటానా అక్కా! కలలో కూడా అలా అనుకోవద్దు'' ెప్పుడు లేచాడో రమేష్ వచ్చి, నాప్రక్కన కూర్చుంటూ అన్నాడు. ఆ మాటలు నాకెంతో సంతోషం కలిగించాయి.

''వెయిట్ బాగా పెరిగిపోతున్నానని తెలిసినా తగిన జాగ్రత్త తీసుకోకుండా బద్ధకించానక్కా! పైగా అమెరికాలో ఉద్యోగంలోవున్న నేను, ఒప్పుకోవాలే కానీ ఏ ఆడపిల్లా నన్ను కాదన లేదనే ధీమా కూడా ఉండేది. కానీ అలా ధీమాపడటం ఎంత పొరపాటో ఇప్పుడర్థమైంది'' అన్నాడు.

''అయితే రేపటినుంచి నాకు మళ్లీ డైట్ కంట్రోలన్న మాట'' అన్నారు బాబాయిగారు భయం నటిస్తూ.

''ఇంకా అనుమానమా?'' అంది పిన్ని నవ్వుతూ.

''అవును బాబాయ్'' రమేష్‌కు పెళ్లి చేశాక మీకు మనవడు, మనవరాలు పుడతారు కదా! వాళ్లని ఎత్తుకొని త్రిప్పాలన్నా, వాళ్లతో పరుగులు పెట్టాలన్నా మీరు సన్నగానే ఉండాలి మరి'' అన్నాను నవ్వుతూ.

సాయంత్రం మావారు, పిల్లలు వచ్చారు. అందరం రాత్రివరకూ సరదాగ గడిపి, భోజనాలు చేశాక ఇంటికి వెళ్లిపోయాము.

★ ★ ★

డోర్‌బెల్లు మ్రోగింది. వెళ్లి తలుపు తీశాను. క్రొత్త దంపతులు రమేష్, సునీత నవ్వుతూ లోపలికి వచ్చారు.

''థాంక్యూ వెరీ మచ్ ఆంటీ'' అంటూ సునీత వంగి నా పాదాలకు దండం పెట్టింది.

''లే, సునీతా! దేవుడు మీకు రాసి పెట్టాడు. అంతేకానీ నేనేం చేశాను?'' అన్నాను సునీతను దగ్గెరకు తీసుకుంటూ.

''మా అక్క నీకు ఆడబడుచు అవుతుంది కదా! వదినా అని పిలవాలి కానీ ఆంటీ అంటున్నావేమిటి?'' అని అడిగాడు రమేష్.



''ఆంటీ మా అమ్మకి ఫ్రెండు. చిన్నప్పటినుంచి ఆంటీ అని పిలవడం అలవాటైపోయింది'' అంది సునీత.

''థాంక్సు దేనికి చెప్పేవు? మా అక్క నీకు ఫేవరు ఏమైనా చేసిందా?''

''అవును. నా పెళ్లి నీతో జరగడానికి ఆంటీ నాకు సహాయం చేసింది'' అంది సునీత చిరునవ్వుతో.

''అవునా అక్కా? ఏం చేశావేమిటి?'' అని అడిగాడు రమేష్ కుతూహలంగా.

''వెయిట్ తగ్గాలని నిరుడు నేను నీకు సలహా ఇచ్చాను. గుర్తుందా?'' అని అడిగేను.

''గుర్తుంది'' అన్నాడు.

''సునీత చెప్పిన మీదటే నేను నీకా సలహా ఇచ్చేను.''

''నా ఓవర్ వెయిట్ గురించి సునీతకేం తెలుసు?'' అన్నాడు ఆశ్చర్యంగా.

''నిరుడు నువ్వు చూసి నచ్చుకున్న పెళ్లికూతుళ్లలో సునీత కూడా ఉంది కనుక!''

''అలాగా! నా గురించి నీతోనే మాట్లాడాలని సునీత ఎలా తెలుసుకుంది? మన బంధుత్వం గురించి ఎప్పుడైనా చెప్పావా?'' అని అడిగాడు.

''అవును రమేష్! ఎప్పుడో ఒకసారి సునీత మా ఇంటికి వచ్చినప్పుడు ఫోటో ఆల్బమ్ చూపిస్తూ నీ ఫోటో చూపెట్టి వివరాలు చెప్పాను. పెళ్లి చూపుల్లో నిన్ను చూడగానే నా కజను నువ్వేనని గుర్తుపట్టింది. నువ్వు తనకి బాగా నచ్చావు. అయితే వెయిట్ చూసి నిరుత్సాహపడింది. నాతో మాట్లాడిన మీదట ఓ నిర్ణయం తీసుకుందామనే ఉద్దేశంతో తనకు ఆలోచించుకోవటానికి వ్యవధి కావాలని తల్లిదండ్రులతో చెప్పిందిట. నేను ఊరి నించి వచ్చిన రోజు నాకు ఫోను చేసింది. తను ఏడాది పాటు నీ కోసం కాచుకొని ఉంటానని, నీకు వెయిట్ తగ్గించుకోమని సలహా ఇమ్మని కోరింది. ప్రయత్నం చేస్తానని చెప్పాను. అదృష్టవశాత్తూ నువ్వు నా మాట విన్నావు. నువ్వు ఇండియాకు రాగానే సునీత తల్లిదండ్రులు వచ్చి మిమ్మల్ని కలుసుకొని మాట్లాడారు. మీకందరికీ సునీత నచ్చడంతో పెళ్లి జరిగిపోయింది'' అన్నాను.

ఎంతో ఆసక్తితో నేను చెప్పినది విన్న రమేష్,

''మీరిద్దరూ వదినా మరదళ్లవడానికి ఇంత నాటకం ఆడారన్నమాట'' అన్నాడు నవ్వుతూ.

''దాన్నిబట్టి సునీత నిన్నెంతగా ఇష్టపడి కోరుకుందో అర్థం చేసుకో రమేష్! సునీతను పువ్వుల్లో పెట్టి చూసుకోవాలి సుమా!'' అన్నాను సునీత తల నిమురుతూ.

''తప్పకుండా చూసుకుంటానక్కా! అయితే నేను తనకు పతిదేవుణ్ణి కనుక రోజూ నాకు ఇష్టమైనవి చేసి నైవేద్యం పెట్టాలి మరి'' అన్నాడు రమేష్ కొంటెగా నవ్వుతూ.

''ఏమేం చెయ్యాలో చెప్పు రమేష్'' అంది సునీత చిరునవ్వుతో.

''చక్రపొంగలి, నేతి గారెలు, సున్నుండలు'' అన్నాడు.

''తప్పకుండా చేస్తాను. మరి నాకు ఇష్టమైనవి నువ్వు కూడా చెయ్యాలి'' అంది.

''ఏమిటవి?''

''కేకులు, ఐస్‌క్రీము, పుడ్డింగు, క్యాండీ'' అంది సునీత.

''అవన్నీ తిని లావెక్కిపోతే నేను భరించలేను బాబోయ్'' అన్నాడు రమేష్ భయం నటిస్తూ.

''నైవేద్యాలన్నీ తిని మళ్లీ లావెక్కిపోతే నేను మాత్రం భరించగలనా?'' అంది సునీత.

''సరే! నీ సంతోషంకోసం నేను సన్నగా ఉంటానులే! నైవేద్యం ప్రపోజల్‌ని వెనక్కి తీసుకుంటున్నాను'' అన్నాడు రమేష్.

''నీ సంతోషం కోసం నేనూ లావెక్కకుండా ఉంటానులే! కేకులవీ వద్దు'' అంది సునీత చిరునవ్వులు చిందిస్తూ.

ఇలాగే వీళ్లిద్దరూ ఒకరి సంతోషం కోసం ఒకరు తాపత్రయపడుతూ అన్యోన్యంగా ఉండాలని కోరుకుంటూ జ్యూస్ తేవటానికి ఫ్రిజ్ దగ్గరకి నడిచాను.

✻

## రాణీ తెలివి

**రాణీ ముఖర్జీగారూ! కభీ కుషీ కభీ గమ్‌లో అంత చిన్న రోల్ ఎందుకు వేశారూ?**

**★ మీకు తెలీదా? సినిమా మొత్తంలో నా పాత్రే హైలైట్. (రియల్లీ)**

**ఇక ముందు కూడా అలాంటి గెస్ట్ పాత్రలు వేస్తారా?**

**★ అది అమితాబ్ సినిమాలో కాబట్టి చేశాను. (ఓహో!)**

**ఈమధ్య మీకేం హిట్స్ లేవు. కారణం?**

**★ నేను మాత్రం కాదు**

**(ఎంత తెలివైన సమాధానం)**

**-ప్రియ**